సాక్షి

January 17, 2017

# కోహ్లి రిసర్చ్ కేంద్రాన్ని ప్రారంభించిన టాటా కొత్త సారథి



ప్రారంభోత్సవ కార్యక్రమంలో చంద్రశేఖరన్ (ఎడమ వ్యక్తి)

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ట్రిపుల్ ఐటీ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కోహ్లి రిసర్చ్ బ్లాక్‌ను టాటా సన్స్ కాబోయే చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ సోమవారం ప్రారంభించారు. ఇంటెల్లిజెంట్ సిస్టమ్స్ రంగంలో పరిశోధన, బోధన, ఎంట్రప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించేందుకు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఫౌండేషన్ కోహ్లి సెంటర్‌ను ఏర్పాటు చేసింది. అత్యాధునికంగా తీర్చిదిద్దిన ఈ కేంద్రం ఐటీ రంగంలో అభివృద్ధికి ప్రేరణ కలిగిస్తుందని చంద్రశేఖరన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

ఇంటెల్లిజెంట్ సిస్టమ్స్ రంగంలో అధునాతన పరిశోధనకై విద్యావేత్తలు, విద్యార్థులు, పరిశోధకులు, వృత్తి నిపుణులను ఒకే వేదికపైకి తీసుకొస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో ఆటోమేషన్ సంచలనాలను సృష్టిస్తుందని, అత్యుత్తమ పరిశోధనకు కోహ్లి రిసర్చ్ సెంటర్ కేంద్రంగా నిలుస్తుందని చెప్పారు.

సాక్షి
Tue, 17 January 2017
epaper.sakshi.com//c/16159372

Resource: http://www.sakshi.com/news/business/kohli-research-block-at-iiit-hyderabad-inaugurated-441721?pfrom=home-business-big-story

namasthetelangaana.com
మన రాష్ట్రం • మన పత్రిక
నమస్తే తెలంగాణ

మంగళవారం,జనవరి 17, 2017

# 'ఇంటెలిజెంట్' పరిశోధనల కేంద్రంగా హైదరాబాద్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఇంటెలిజెంట్ సిస్టమ్స్ పరిశోధనల కేంద్రంగా హైదరాబాద్ ఎదిగేందుకు 'ఎఫ్‌సీ కోహ్లీ సెంటర్ ఇంటెలిజెంట్ సిస్టమ్స్' మైలురాయిగా నిలుస్తుందని టీసీఎస్ సీఈవో, ఎండీ చంద్రశేఖరన్ అన్నారు. హైదరాబాద్‌లోని ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో విఖ్యాత ఐటీ నిపుణుడు ఎఫ్‌సీ కోహ్లీ పేరుతో ఏర్పాటు చేసిన 'కోహ్లీ సెంటర్ ఆన్ ఇంటెలిజెంట్ సిస్టమ్స్' కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఈ కేంద్రం ఏర్పాటు కావడం సంతోషంగా ఉన్నదని తెలిపారు. ఐఐఐటీ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ రాజిరెడ్డి మాట్లాడుతూ రాబోయే సాంకేతిక విప్లవంలో కీలకంగా మారిన కృత్రిమ మేధస్సు పరిశోధనల కోసం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. ఎఫ్‌సీ కోహ్లీ మాట్లాడుతూ పరిశోధన కేంద్రానికి తన పేరు పెట్టడం ఆనందం గా ఉన్నదని చెప్పారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ కు చెందిన సామాజిక బాధ్యత నిధి(సీఎస్ఆర్) ద్వారా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఐఐఐటీ డైరెక్టర్ నారాయణన్, టీసీఎస్ వైస్ ప్రెసిడెంట్ రాజన్న, టీసీఎస్ ముఖ్య ఆర్థిక వ్యవహారాల అధికారి రాజేష్ గోపీనాథన్ పాల్గొన్నారు.



సోమవారం హైదరాబాద్‌లోని ఐఐఐటీలో కోహ్లీ సెంటర్‌ను ప్రారంభిస్తున్న టీసీఎస్ సీఈవో చంద్రశేఖరన్

Tue, 17 January 2017
epaper.namasthetelangaana.com//c/16160253

Resource: http://www.namasthetelangaana.com/TelanganaNews-in-Telugu/intelligent-research-center-in-hyderabad-1-2-534438.html

ఈనాడు.నెట్

మంగళవారం, జనవరి 17, 2017

# యాంత్రిక వ్యవస్థలతో అద్భుతాలే

## సమస్యలకు సాంకేతికతే పరిష్కారం చూపాలి

## టాటా సన్స్ భావి ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్

## ఐఐఐటీ హైదరాబాద్‌లో కేసీఐఎస్ ప్రారంభం

ఈనాడు - హైదరాబాద్




ఐఐఐటీ హైదరాబాద్‌లో కేసీఐఎస్‌ను ప్రారంభిస్తున్న టాటా సన్స్ భావి ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్, చిత్రంలో టీసీఎస్ మాజీ డిప్యూటీ ఛైర్మన్ ఎఫ్‌సీ కోహ్లి

‘కృత్రిమ మేధ, యాంత్రిక వ్యవస్థలు ఎంతో వృద్ధి చెంది, అబ్బుర పరుస్తున్నాయి. పెరుగుతున్న సాంకేతిక పరిశోధనల నేపథ్యంలో భవిష్యత్తులో ఇవి ఇంకా అద్భుతాలు సృష్టిస్తాయి’ అని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ), ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ), టాటా సన్స్ ఛైర్మన్‌గా ఎంపికైన ఎన్.చంద్రశేఖరన్ అన్నారు. హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ)లో మేధో వ్యవస్థల అభివృద్ధి కోసం ఉద్దేశించిన కోహ్లి సెంటర్ ఆన్ ఇంటలిజెంట్ సిస్టమ్స్ (కేసీఐఎస్)ను ఆయన సోమవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో ఎన్నో సమస్యలకు సాంకేతికత సాయంతో పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందనీ, ఆ దిశగా పరిశోధనలు జరగాలని సూచించారు. కేసీఐఎస్ ఈ పరిశోధనలకు చేయూతనిస్తుందని తెలిపారు. సాంకేతిక రంగంలో ప్రస్తుత స్థాయికి చేరేందుకు, ఎఫ్‌సీ కోహ్లిలాంటి వ్యక్తుల ముందుచూపే కారణమైందని శ్లాఘించారు. సాంకేతికత ఎంతో ముందుకు వెళ్తోందనీ, వాటిలోని అవకాశాలు అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. వినియోగదారులు, వ్యాపారులకు సేవలు అందించడంతో పాటు.. ఆరోగ్య, వ్యవసాయ రంగాల్లో సమస్యలకు యాంత్రిక వ్యవస్థల ద్వారా పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతికి సంబంధించి ముందస్తుగా కచ్చితమైన అంచనాలు ఇవ్వడంతో పాటు, వర్తమానాన్ని విశ్లేషిస్తూ ఇబ్బందులు తొలగించాలని తెలిపారు. పరిశోధన కేంద్రం గురించి మాట్లాడుతూ.. టీసీఎస్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ పరిశోధన కేంద్రంలో ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా విద్యార్థులు పరిశోధనలు చేసుకోవచ్చని తెలిపారు. 18నెలల స్వల్పకాలంలోనే ఇది పూర్తయ్యిందన్నారు. ఇందులో జరిగే పరిశోధనలకు సహకరించడంతో పాటు, పరిశోధనా ఫలితాలను తమ సంస్థలన్నింటిలోనూ ఎలా వాడుకోవాలనే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామన్నారు.

ఐఐఐటీ హైదరాబాద్ ఛైర్మన్ రాజ్ రెడ్డి మాట్లాడుతూ 2030కల్లా 50శాతం కార్లు స్వయంచోదిత వ్యవస్థలతోనే పనిచేస్తాయని తెలిపారు. ఫోన్లకు జవాబివ్వడం దగ్గర్నుంచి అనేక విషయాల్లో కార్లు చేదోడుగా ఉంటాయని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవడం దగ్గర్నుంచి, ప్రమాదాలను నివారించడం లాంటి అంశాల్లో స్మార్ట్ ఫోన్ యాప్‌లు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. కృత్రిమ మేధ ఒక మంత్రంగా మారబోతోందని, వ్యక్తుల పరిమితులను మించి, ఇది శక్తిమంతంగా పనిచేయనుందని తెలిపారు. సమాజంలోని

సమస్యలను విశ్లేషించి, వాటికి పరిష్కారాలు ఆలోచించి, అవసరమైన సాంకేతికతను అభివృద్ధి చేయడమే కేసీఐసీ లక్ష్యమని, మన దేశంలో ఇలాంటిది ఇదొక్కటే అని తెలిపారు. టీసీఎస్ మాజీ డిప్యూటీ ఛైర్మన్ ఎఫ్‌సీ కోహ్లీ మాట్లాడుతూ ఇంజినీరింగ్ చదివిన ప్రతి విద్యార్థీ దేశ భవిష్యత్తు కోసం ఏదో ఒకటి చేయాలన్నారు. దిగుమతులు పెరగడం ఈ దేశానికి మంచిది కాదనీ, సాంకేతికతతో దీనికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. 80కోట్ల మంది భారతీయులకు ఆంగ్లంలో పరిజ్ఞానం లేదనీ, కంప్యూటర్ ఉపయోగానికి ఇదో పెద్ద అడ్డంకి అని తెలిపారు. 'దేశంలో ఉన్న 22 భాషల్లోనూ కంప్యూటర్ వినియోగించేలా పరిశోధనలు సాగాలి. దేశంలో ప్రతి వ్యక్తీ కంప్యూటర్ వాడుకోవాలి. ఇలాంటి కేంద్రాలు ఈ దిశగా పరిశోధనలు చేయాలి' అని అన్నారు. టీసీఎస్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్, కాబోయే సీఈఓ రాజేశ్ గోపినాథన్, ఐఐటీ డైరెక్టర్ పీజే నారాయణన్ తదితరులు పాల్గొన్నారు. కేసీఐఎస్‌ను మొత్తం నాలుగు అంతస్తుల్లో, 60వేల చదరపు అడుగుల్లో ఏర్పాటు చేశారు.

Resource: http://www.eenadu.net/business/business-news.aspx?item=business-news&no=2

ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com
Journalism first!

మంగళవారం, జనవరి 17, 2017




# హైదరాబాద్ ఐటీకి మంచి పేరుంది

## ఉత్తమ ప్రతిభకు నిలయమిది

## సామాజిక అభివృద్ధే టాటా సంస్థల లక్ష్యం

## టాటా సన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** దేశంలో సామాజిక అభివృద్ధి లక్ష్యంగా టాటా సంస్థలు పనిచేస్తున్నాయని టాటాసన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ అన్నారు. సోమవారం గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీలో ఎఫ్‌సీ కోహ్లి సెంటర్‌ను టాటాసన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖరన్ మాట్లాడుతూ సామాజిక అభివృద్ధిలో భాగంగా వివిధ శిక్షణాలయాలు, విద్యసంస్థలకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఆరోగ్యం, పరిశ్రమలు, వ్యవసాయం, ఐటీ రంగాల్లో పరిశోధనల కోసం ఎఫ్‌సీ కోహ్లి సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రానికి సాంకేతిక పరిజ్ఞానానికి ఆవిష్కరణ కర్త కోహ్లి పేరు పెట్టడం సంతోషకరంగా ఉందన్నారు. హైదరాబాద్ ఐఐఐటీలో కోహ్లి కేంద్రాన్ని పెట్టడంపై సంతోషం వ్యక్తం చేశారు. హైదరాబాద్ ఉత్తమ ప్రతిభ కలిగిన నగరమని, ఈ నగరంలో ఉత్తమ ప్రతిభావంతులకు నిలయమని అన్నారు. ఇలాంటి కేంద్రాలు పెట్టడం వల్ల ప్రోత్సాహకరంగా ఉంటుందని వెల్లడించారు. హైదరాబాద్ ఐటీ నగరానికి మంచి పేరుందన్నారు. ఇటీవల కాలంలో ప్రముఖ ఐటీ కంపెనీలన్ని హైదరాబాద్‌లో పెట్టుబడులను పెడుతున్నాయని తెలిపారు. తమ టాటాసంస్థలు సామాజిక భద్రత పథకం కింద ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా విద్యాలయాలు, శిక్షణ కేంద్రాల్లో వీటిని పెడుతున్నామని వెల్లడించారు. తాను టాటా సన్స్‌కు ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి హైదరాబాద్‌కు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) వైస్ ప్రెసిడెంట్ వి రాజన్న, పలువురు ఐఐఐటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ABN
We Report You Decide

Tuesday, January 17, 2017

# ట్రిపుల్ ఐటీలో కోహ్లి రీసెర్చ్ బ్లాక్



రీసెర్చ్ బ్లాక్ ప్రారంభోత్సవంలో రామచంద్రన్, ఇతరులు

రాయదుర్గం /హైదరాబాద్, జనవరి 16: గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఎఫ్‌సీ కోహ్లి రిసెర్చ్ బ్లాక్‌ను సోమవారం టీసీఎస్ సీఈవో ఎన్.రామచంద్రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని యువత, విద్యార్థులు, మేధావులకు పరిశోధనలు చేసుకునేందుకు ఈ కేంద్రం వేదికగా మారుతుందన్నారు. ట్రిపుల్ ఐటీ ఖ్యాతిని పెంచేలా విద్యార్థులకు ఒక చక్కటి స్టార్టప్‌గా ఈ బ్లాక్ ఉంటుందన్నారు. ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ రాజిరెడ్డి మాట్లాడుతూ కృత్రిమ మేధస్సుపై మానవ తార్కిక, సామర్థ్యం పెంచటానికి మానవుడు చేస్తున్న ప్రయత్నాల్లో ఈ ఎఫ్‌సీ కోహ్లి రీసెర్చ్ బ్లాక్ పెద్ద ప్రభావాన్ని చూపుతుందన్నారు. టూల్స్, సాంకేతిక పరిశోధన, పర్యవేక్షణ, సామర్థ్యం పెంచటంలో ఎంతగానో తోడ్పడుతుందన్నారు. సమాజంలో పేదరికం, ఆకలి, బానిసత్వం, రోగాల నివారణ వంటి అనే సమస్యల నుంచి సమాజానికి విముక్తి కలిగించేందుకు ప్రస్తుతం జరుగుతున్న సాంకేతిక పరిశోధనలు దోహదపడుతాయని అన్నారు. కాగా టీసీఎస్ సోషల్ సర్వీస్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధుల సహకారంతో పనిచేస్తుంది. దేశవ్యాప్తంగా ఈ సంస్థ సేవల విస్తరణలో భాగంగా ఈ బ్లాక్‌ను ప్రారంభించారు. 6వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ బ్లాక్‌లో నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, ఇన్ఫర్మేషన్ రిట్రీవల్, స్పీచ్ ప్రాసెసింగ్, కంప్యూటర్ విజన్, ఇమేజ్ ప్రాసెసింగ్, మిషన్ లర్నింగ్, కాగ్నిటివ్ సైన్స్, డాటా సైన్స్ అండ్ అనలిస్టిక్, రోబోటిక్స్ వంటి అంశాలపై పరిశోధనలు నిర్వహిస్తారు. కార్యక్రమంలో టీసీఎస్ మాజీ డిప్యూటీ చైర్మన్ ఎఫ్‌సీ కోహ్లి , టీసీఎస్ సీటీవో అనంతకృష్ణన్, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 17 January 2017
epaper.andhrajyothy.com/c/16146738

Resource: http://www.andhrajyothy.com/artical?SID=358098